క్లుప్తంగా

బడుగుల అభివృద్ధికి పాటుపడతా



దుర్గి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అణగారిన బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కృషి చేస్తున్నారన్నారు. శనివారం రాత్రి దుర్గిలో ఏర్పాటు చేసిన సభలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 50 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారిని ఆదరించిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. గ్రామానికి చేరుకున్న ప్రభుత్వ విప్ పీఆర్కేకు స్వాగతం పలికేందుకు మహిళలు హారతులు పట్టారు. స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రేవతి, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, ఏఎంసీ చైర్మన్ వెలిదండి గోపాల్, వైస్ ఎంపీపీ ఊరిబండి ఏగయ్య, సర్పంచ్ రాయపాటి మాణిక్యం, ఎంపీటీసీ కటకం గోపాల్, లక్కన బోయిన సీత, గోవిందు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కటకం చిన వెంకటయ్య, ఊరిబండి మన్నెయ్య, మణికంఠ, శెట్టిపల్లి కోటేశ్వరరావు, గంగా కొండలు, యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, కపలవాయి సూర్యనారాయణ తదితరులున్నారు.

మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పూజల వెంకట్రామయ్య



వెంకట్రామయ్య, అధ్యక్షుడు



తండా సత్తార్, ప్రధాన కార్యదర్శి

రెంటచింతల: రెంటచింతల మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా పూజల వెంకట్రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక కార్యాలయంలో మండల నూతన కార్యవర్గాన్ని ప్రెస్‌క్లబ్ సభ్యులందరూ కలిసి ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా షేక్ తండా సత్తార్, ఉపాధ్యక్షులుగా కుందురు అంజిరెడ్డి, కోశాధికారిగా గుండా జనార్ధన్‌రావు, సహాయ కార్యదర్శులుగా తంగెళ్ల మనోహర్, జంగాల సైదారావు, పెద్దారపు సైదారావు, గౌరవ సలహాదారులుగా అన్నపురెడ్డి రాజు, డేగల మహేష్, కోరె అంజిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యవర్గం 2024–26 రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. సీనియర్ జర్నలిస్ట్, నారాయణం శ్రీనివాసమూర్తి ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉప్పుతోళ్ల గుర్లింగ రాజు, నాగేండ్ల వెంకటేశ్వర్లు, పేరం చెన్నారెడ్డి, వడ్డమాను రమణాచార్యులు, అక్కెనపల్లి మల్లిఖార్జునరావు, గంజి జోజిరెడ్డి, కట్టమూరి శ్రీ రామమూర్తి, షేక్ బాజి, గాలి వెంకట రెడ్డి, అలూరి కోటేశ్వరరావు, యు.శశిధర్‌రెడ్డి, బోయ నాగిరెడ్డి, సంగబత్తుల వెంకటేశ్వర్లు, షేక్ ఇబ్రహీం, పాలువాయి అమలింగం, షేక్ షబీర్, గంగిశెట్టి మల్లిఖార్జునరావు, షేక్ షరీఫ్ పాల్గొన్నారన్నారు.

సాగరమాత దేవాలయంలో భక్తుల సందడి



విజయపురిసౌత్: సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సాగర్ మాత పుణ్యక్షేత్రానికి తరలి వచ్చారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సాగరమాత ఆలయంలో భక్తుల మొక్కుబడులు జరుగుతున్నాయి. ఉదయం భక్తులు కృష్ణానదిలో స్నానమాచరించి ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యబలిపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో తేరు ప్రదక్షిణ నిర్వహించారు. జపమాల క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామాల్లో పోలీస్ కవాతు

విజయపురిసౌత్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాచర్ల రూరల్ సీఐ కె.సురేష్ విజయపురిసౌత్ ఎస్‌ఐ కె.వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని విజయపురిసౌత్, చింతల తండా గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ కె.సురేష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికావద్దన్నారు. కుల, మత, పేద, ధనిక అనే తేడా లేకుండా ఓటు హక్కు అందరికీ సమానమని చెప్పారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



స్వయంగా బస్సు డ్రైవ్ చేసి శ్రేణులను ఉత్సాహ పరచిన ప్రభుత్వ విప్ పీఆర్కే



విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లు



కారెంపూడి బుడగజంగాల కాలనీ నుంచి సిద్ధం సభకు..



కాచవరం గ్రామం నుంచి తరలివెళ్తున్న నాయకులు కార్యకర్తలు



చినగార్లపాడు గ్రామం నుంచి తరలివెళ్తున్న అభిమానులు

జగన్నినాదంతో మేదరమెట్లకు..

మాచర్ల, గురజాలలో 'సిద్ధం' రణన్నినాదం మారుమోగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' పిలుపుతో మాచర్లలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమరశంఖం పూరించాయి. తమ గుండెల్లో గూడుకట్టుకుని ఉన్న జగన్నినాదంతో మహాసభకు సిద్ధమై తరలారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి ఊరు కదిలింది. కార్యకర్తల సైన్యం మేదరమెట్ల సిద్ధం సభకు వేలాదిగా తరలివెళ్లింది.

- భారీగా తరలివెళ్ళిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు
- స్వచ్ఛందంగా నియోజకవర్గం నుంచి తరలివెళ్లిన అభిమానులు
- మరలా సీఎం జగన్
- ప్రతిపక్షాల ఓటమి ఖాయం
- ప్రభుత్వ విప్ పీఆర్కే



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లు

మాచర్ల: బాపట్ల జిల్లాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సిద్ధం సభకు మాచర్ల నియోజకవర్గం నుంచి బస్సులు, వివిధ రకాల వాహనాలు భారీ స్థాయిలో తరలివెళ్లాయి. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యంలో మేదరమెట్లకు బస్సులు బయలుదేరాయి. ఆయా మండలాల నుంచి పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో ర్యాలీగా బయలుదేరి సీఎం జగన్‌కు జే జేలు పలుకుతూ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకున్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు, ఎస్సీ నాయకులు భారీ స్థాయిలో సిద్ధం సభ విజయవంతం కావాలని పూజలు చేశారు. అనంతరం జెండా ఊపి వాహనాలను పీఆర్కే, పీవీఆర్‌లు ప్రారంభించారు. స్వయంగా ప్రభుత్వ విప్ పీఆర్కే బస్సు డ్రైవ్ చేసి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడికి ఇంత ఆదరణ లభించటం కారణం పేద వర్గాలేనన్నారు. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న జగన్ ప్రభంజనం చూస్తే మరోసారి అత్యధిక సీట్లతో ఎన్నికలు జరిగిన అనంతరం సీఎంగా ప్రమాణం చేస్తారన్నారు. దాదాపు 319 బస్సులు, 200 ఇతర వాహనాలలో మాచర్ల నియోజకవర్గం నుంచి 20వేల మంది భారీ స్థాయిలో జెండాలు ఊపుతూ జే జేలు పలుకుతూ, నృత్యాలు చేసుకుంటూ మేదరమెట్లకు తరలివెళ్లారు.

కారెంపూడి నుంచి ఉత్సాహంగా..

కారెంపూడి: వచ్చే ఎన్నికల్లో తామంతా సైనికుల్లా పనిచేయడానికి సిద్ధం అంటూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం మహాసభకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆదివారం ఉత్సాహంగా తరలివెళ్లారు. మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు బస్సుల్లో భారీగా తరలివెళ్లారు. కారెంపూడి, చినగార్లపాడు, కాచవరం, ఒప్పిచర్ల ఇలా 12 గ్రామాల నుంచి బస్సుల్లో కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా సిద్ధం సభకు తరలివెళ్లారు. ఎంపీపీ బొమ్మిన సావిత్రి, జెడ్పీటీసీ షేక్ షఫీ, మాజీ ఎంపీపీ మేకల శారద, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అక్బర్, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యం, అల్లయ్య, గురవారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్, రామిరెడ్డి, ఆంజనేయులు, నరేంద్ర, వివిధ గ్రామాల పార్టీ నాయకులు తరలివెళ్లారు.

రెంటచింతల నుంచి భారీగా తరలిన శ్రేణులు..

రెంటచింతల: రెండు తెలుగు రాష్ట్రాల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో బాపట్ల జిల్లా మేదరమెట్ల వేదికగా ఆదివారం నిర్వహిస్తున్న సిద్ధం సభకు రెంటచింతల మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా కదం తొక్కుతూ తరలివెళ్లాయి. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంరెడ్డి నర్సిరెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొమ్మారెడ్డి సతీష్‌రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు ముత్తయ్య, ఇన్నారెడ్డి, ముత్తయ్య, భాస్కర్ రెడ్డి, సీతారామిరెడ్డి, బాలరెడ్డి,పెద సీతారామిరెడ్డి, లూర్దురాజు, బుడ్డసైదా, రామాంజనేయ రెడ్డి, సంసోన్, తిరుపతిరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మొత్తం 54 వాహనాలలో ఎగిసిపడిన సునామీలా సీఎం జగన్ జిందాబాద్.. ఎమ్మెల్యే పీఆర్కే జిందాబాద్ అంటూ సిద్ధం సభకు తరలివెళ్లారు.

వెల్దుర్తి నుంచి సిద్ధం సభకు..

వెల్దుర్తి: బాపట్ల జిల్లా, మేదరమెట్ల వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సిద్ధం సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డిల ఆధ్వర్యంలో 55 బస్సులు, 60 వాహనాల్లో 4 వేల మంది కార్యకర్తలు, అభిమానులు, సిద్ధం సభకు ఆదివారం బయలుదేరి వెళ్లారు. మండలంలోని గ్రామాలు, తండాల నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ సిద్ధం సభకు తరలివెళ్లారు.

గురజాల నుంచి సిద్ధం సభకు..

గురజాల : సిద్ధం సభకు గురజాల మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ప్రకాశం జిల్లాలోని మేదరమేట్ల వద్ద నిర్వహించిన సిద్ధం సభకు గురజాల మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు ప్రత్యేక వాహనాల్లో స్వచ్ఛందంగా తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ బడేజానీ, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆంద్రెయ్య, బీసీ విభాగం రాష్ట్ర నాయకుడు కాశీబాబు, యశోదదుర్గా, డీకే, చిన కోటేశ్వరరావు, బుజ్జి, చలమయ్య, అంజిబాబు, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు, వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

సిద్ధం.. అంటూ తరలివెళ్లిన జనవాహిని

మాచవరం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసి, రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగించేందుకు సిద్ధం అంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు మేదరమెట్లకు భారీగా తరలివెళ్లారు. మండలం నుంచి 42 బస్సులు, 20 కార్లలో సుమారు 3 వేల మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు సిద్ధం సభకు తరలి వెళ్లినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ జెండా ఊపి సిద్ధం సభకు బయలుదేరారు. వెళ్లిన వారిలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మీరెడ్డి, వైస్ ఎంపీపీలు చింతపల్లి నన్నే సైదా, చల్లగుండ్ల లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాద్, జిల్లా యూత్ కార్యదర్శి జక్కుల కొండలు, చేనేత విభాగం జిల్లా కార్యదర్శి సుబ్బారావు, మండల కో–ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జానీ, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, బీసీ విభాగం కన్వీనర్ సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

సిద్ధం సభకు తరలివెళ్లిన నేతలు, కార్యకర్తలు

దాచేపల్లి : వైఎస్సార్‌సీపీ ఏర్పాటు చేసిన సిద్ధం సభకు నగర పంచాయతీతో పాటు గ్రామాల నుంచి ఆదివారం భారీగా తరలివెళ్లారు. నగర పంచాయతీలో 22 బస్సులు, గ్రామాల నుంచి 26 బస్సులు, 31 కార్లలో సిద్ధం సభకు కార్యకర్తలు, నేతలు భారీగా వెళ్లారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సాంబయ్య, మాజీ చైర్మన్ పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి, మాజీ జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్ సత్తార్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు రమేష్‌రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, కార్యకర్తలు, నాయకులు వెళ్లారు.

పెత్తందార్లతో యుద్ధానికి సిద్ధం అంటూ..

పిడుగురాళ్ల రూరల్: సార్వత్రిక ఎన్నికల పోరులో పెత్తందార్లతో యుద్ధానికి వైఎస్సార్‌సీపీ సైనికులు అంతా సిద్ధం అంటూ బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్ల సిద్ధం సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన అభిమాన నాయకుని సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఎంపీపీ అల్లు సత్యవతి, వైస్ ఎంపీపీ జి.సరోజిని, వైస్ ఎంపీపీ సాతులూరి బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మాజీ జెడ్పీటీసీ రామిరెడ్డి, రామారావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు పుల్లారెడ్డి, రామిరెడ్డి, పిచ్చిరెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ సీతారామిరెడ్డి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు చిన ఆంజనేయులురెడ్డి, సర్పంచులు ఖాశింబి, వీరరాఘవయ్య, రామారావు, వెంకట నర్సమ్మ, శ్రీనివాసరావు, శివారెడ్డి, మాబు, చంద్రశేఖర్‌రెడ్డి, పాపులమ్మ, ఎంపీటీసీలు, నాయకులు రామారావు, రామాంజినేయులు, సాంబశివరావు, రామకోటేశ్వరరావు, శ్రీను, కార్యకర్తలు ఉన్నారు.

పిడుగురాళ్ల నుంచి సిద్ధం సభకు శ్రేణులు

పిడుగురాళ్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం భారీ బహిరంగ సభకు పిడుగురాళ్ల పట్టణంలోని 33 వార్డుల నుంచి ఆదివారం భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా వార్డు కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో మేదరమెట్ల వద్ద సిద్ధం సభకు తరలివెళ్లారు. మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్లు ముక్కంటి, జైలాబ్దిన్, మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, బీసీ సెల్ కన్వీనర్ కందూరి శివయ్య, యూత్ కన్వీనర్ సుధీర్, ఎస్సీ సెల్ కన్వీనర్ మాణిక్యరావు, మైనార్టీ సెల్ కన్వీనర్ బచ్చా మేస్త్రీ, ఆయా వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధం సభకు సిద్ధమంటూ తరలిన కార్యకర్తలు, నాయకులు



తాళ్ళపల్లి గ్రామం నుంచి సిద్ధం సభకు..



కొత్తపల్లి గ్రామం నుంచి ..

మాచర్ల రూరల్: బాపట్ల జిల్లాలోని, మేదరమెట్లలో భారీ ఎత్తున నిర్వహించిన సిద్ధం సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఉదయం నుంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు, కార్లు, జీపుల లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మండలంలోని కొత్తపల్లి, తాళ్ళపల్లి, కంభంపాడు, గన్నవరం, కొప్పునూరు, జమ్మలమడక, రాయవరం గ్రామాలకు చెందిన మండల పార్టీ సీనియర్ నాయకులు బూడిద శ్రీనివాసరావు, పోతిరెడ్డి కోటిరెడ్డి, ఆరికట్ల చంద్రారెడ్డి, యల్లాల బ్రహ్మయ్యయాదవ్, జూకూరి వెంకట్రామయ్య, చిలమకూరి వెంకటేశ్వరరెడ్డి, కందుల శివారెడ్డి, పిన్నెల్లి రామ్మోహన్ రెడ్డి, ఒరుగంటి జయప్రకాష్‌రెడ్డి, నోముల కృష్ణ, శ్రీనివాసరెడ్డి, ముక్కా గురవయ్య, రాయవరం బాబు తదితరులు తరలివెళ్లారు.



దాచేపల్లి నుంచి సిద్ధం సభకు..



దాచేపల్లిలోని మునగా పున్నారావు ఆధ్వర్యంలో..

సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన వాహనాలు



విజయపురిసౌత్: మేదరమెట్ల వద్ద ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ మాచర్ల మండల పార్టీ నాయకుడు బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు బస్సులలో తరలివెళ్లారు. నాగులవరం పంచాయితీ–8, చింతలతండా–4, పశువేముల–2, ఏకోనాంపేట–3, కొత్తూరు–2, ఏడోమైలు–2, బ్రహ్మానందపురం తండా–1 మొత్తం 22 బస్సులలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోగిరెడ్డి వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి, మద్దిగపు అచ్చిరెడ్డి, కేతావత్ శ్రీనునాయక్, పెద్ద మంత్రూనాయక్, దేవదానం, ఉప సర్పంచ్ లచ్చు, ఎంపీటీసీ సీతానాయక్, మాజీ ఎంపీటీసీ బద్దెల శ్రీను, నాయకులు మట్టపల్లి బ్రహ్మం, చింతల వెంకటేశ్వర్లు, స్వామినాయక్, రాజు, మంగ్యా, పూర్ణ, బ్రహ్మం, చిన్నానాయక్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



కారెంపూడి నుంచి..



గాదెవారిపల్లె నుంచి..



పేటసన్నెగండ్ల సినిమాహాలు సెంటర్ నుంచి..



ఎస్సీ కాలనీ నుంచి మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య ఆధ్వర్యంలో..



చర్లగుడిపాడు గ్రామం నుంచి వేముల చలమయ్య ఆధ్వర్యంలో..



మాచవరం నుంచి బయలుదేరిన పార్టీ శ్రేణులు



కొత్తగణేశునిపాడు నుంచి సిద్ధం సభకు బయలుదేరిన మహిళలు



పిడుగురాళ్ల నుంచి తరలివెళ్తున్న నాయకులు



జూలకల్లు గ్రామం నుంచి తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు



పశర్లపాడు నుంచి సిద్ధం సభకు తరలివెళ్తున్న మండల అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, కార్యకర్తలు



రెంటచింతల నుంచి తరలివెళ్తున్న వైస్ ఎంపీపీ శౌరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సతీష్‌రెడ్డి



మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు..



మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు..



వేమవరంలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ శివాయాదవ్

సత్రశాల దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సత్రశాల(రెంటచింతల): మండలంలోని సత్రశాల వద్ద వేంచేసి ఉన్న గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు చిట్టేల మల్లిఖార్జున శర్మ నేతృత్వంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా గత ఏడాది కన్నా ఈ ఏడాది రూ.1.60 లక్షల ఆదాయం తగ్గినట్లు దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మానందరెడ్డి, ఈవో బుర్రి నెమిలిరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయడానికి సహకరించిన వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, స్వచ్ఛందంగా వలంటీర్లుగా సేవలు అందించిన యువతీయువకులకు, పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారికి, ఏపీ జెన్‌కో నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్‌బాపనపల్లి శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సత్రశాలలో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శివయ్యస్వామి

ప్రశాంతంగా అంబేడ్కర్ గురుకుల ప్రవేశ పరీక్షలు

విజయపురిసౌత్: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 10 గంటలకు 5వ తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరిగింది. కాగా 5వ తరగతిలో చేరేందుకు మొత్తం 135 మంది దరఖాస్తు చేసుకోగా 100 మంది పరీక్షకు హాజరయ్యారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో చేరేందుకు 131 మంది దరఖాస్తు చేసుకోగా 117 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలను కళాశాల ప్రిన్సిపాల్ దారా మేరీ మంజుల, ఎగ్జామినేషన్ అబ్జర్వర్ ఎస్.మంజుల పర్యవేక్షించారు.



అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థినులు